



# స్వేచ్ఛావిహంగం

'వింధ్యావాసిని'



## అనంత విశ్వంలోని కొన్ని

వేల అతి చిన్న ఉపగ్రహాల్లో ఒకటయిన "స్వేచ్ఛా" గ్రహంలో సూర్య దర్శనం అయి రెండు గంటలు దాటి ఉంటుంది. పసుపు రంగు సూర్యకిరణాలు నేల మీద మెల్లిగా పరచుకుంటున్నాయి.

నిర్మలంగా ఉన్న ఆకాశం వయిపు, అప్పుడొకటి అప్పుడొకటి ఎగురుతూ కని పిస్తున్న పక్షుల వయిపు ఆసక్తిగా చూస్తోంది నిత్య. ఆమెలో ఉత్సాహం పెల్లుబుకు తోంది. మరి కొంచెం సేపట్లో ఆ పక్షులను మించిన వేగంతో, తను గగన విహారం చెయ్యబో తున్నానని తలుచుకుంటే ఆనందం పట్ట లేకుండా వుంది.

ఆరేళ్ళ వయసుగల నిత్య, అరవయ్యేళ్ళ తాతయ్య చేతి వ్రేలు పుచ్చుకొని వెంట నడు స్తోంది. అనంతం తాతయ్యకు ఆరోప్రాణం ఈ మనుమరాలు. అందుకేనేమో ఈ రోజాయన ప్రాణం కొట్టుకుంటోంది. "అయినా రెక్కలొచ్చిన విహంగాన్ని ఎగర కుండా ఆపడానికి నేనెవర్ని" అని తన మనసు తనే సమాధాన పరచుకుంటూ ముందుకు నడుస్తున్నాడు అనంతం.

ఇళ్ళు, వీధులూ దాటి, కనుచూపుమేర ప్రదేశం అంతా పచ్చని ఇసుక మయంగా కనిపిస్తున్న మైదానాన్ని చేరుకున్నారు ఇద్దరూ. అక్కడక్కడ అలస్యంగా ఆకాశ విహారానికి బయలుదేరుతున్న వారు కనిపిస్తు న్నారు. కొందరు దుస్తులు మార్చుకుంటు న్నారు; కొందరు నేలమీద గొంతుక్కూర్చుని, రెండు చేతుల కిందా ఉన్న ప్లాస్టిక్ సంచుల వంటి రెక్కలను నేలమీద పరచి వాటిలో గాలి నింపుకుంటున్నారు. గాలి నిండిన రెక్కలను క్రమపద్ధతిలో ఆడిస్తూ గాలిలోకి తేలి పైకి వెళ్ళినవాడు మరునిముషంలో ఆకాశంలో అదృశ్యం అయిపోతున్నారు.

"తాతయ్యా, పైకి ఎగిరినవారు పక్షుల మాదిరి గూసప ఎగరడం కనిపించటం" అడిగింది నిత్య ఆశ్చర్యంగా.

"మనం పక్షులకన్నా చాలా ఎత్తుకు ఎగిరి, కంటికన్నా వినిపిస్తే వేగంగా ప్రయాణిస్తాము. అందువల్లే అంత తొందరగా ఎగిరినవారు కనిపించకుండా పోవటం" మనుమరాలి సందేహం తీరుస్తూ చెప్పాడు అన్నాడు అనంతం.

ఇద్దరూ మెడనుంచి పాదాలదాకా కప్పే స్తున్న పొరవాటి అంగీలు వేసుకున్నారు. అనంతం ఆగినచోట నుంచి ఒకసారి ఆకాశం వంక చూసి అంగీ విప్పుతూ నిత్యను అదేపని చెయ్యమని ఆదేశించాడు.

నీలిరంగులో వున్న వాళ్ళ శరీరాలమీద, మెడచుట్టూ, భుజాలమీదా, నడుం నుంచి కింది మోకాళ్ళ పైవరకు, చర్మాన్ని నీలి ఆకుపచ్చ రంగు ఈకలు కప్పి ఉంచు తున్నాయి. నిత్య శరీరంమీది ఈకలయితే లేతరంగుల్లో మెరిసిపోతూ, పట్టుకుచ్చుల్లా, ముట్టుకుంటే ఊడి వచ్చేస్తాయా అన్నంత సున్నితంగా ఉన్నాయి.

అనంతం ఇసుకలో మునిగాళ్ళ మీద గొంతుక్కూర్చుంటూ నిత్యనూ అలా కూర్చోమన్నాడు. మనమరాలి చేతులు రెండూ పొడవుగా చాచి, చేతుల కిందున్న రెక్కల సంచీల మడతలు విప్పి వాటిని నేలమీద పరవడంలో సహాయం చేశాడు. తన రెక్కలు కూడా విప్పుకున్న తర్వాత "ఇదిగో ఇలా లోతుగా గాలిపీల్చి వదలకుండా బిగదీసి ఉంచు... తర్వాత కొంచం వదిలి.... మళ్ళీ లోతుగా గాలి పీల్చాలి," అని చెబుతూ చేసి చూపించాడు.

నిత్యకు ఆ విధంగా చేయటం అతి సుల భంగా వచ్చేసింది. తాతయ్య వయిపు చూస్తూ, ఆయన చేస్తున్నట్లే తనూ చేస్తోంది. కొన్ని సెకండ్లు గడిచే సరికి తన రెక్కలు రెండూ గాలితో నిండుతూ ఉండటం గమనించింది.

నిత్య. అప్పుడే గాలిలో తేలిపోతున్నంతగా ఆనందించింది ఆ అమ్మాయి.

రెక్కలు రెండూ గాలితో నిండేసరికి, శరీరం మొత్తం కొద్దిగా వేడెక్కడం తెలుస్తోంది నిత్యకు. మరికొన్ని క్షణాల్లోపలే శరీరం అంతా తేలికయిపోయి, నేలమట్టం నుండి పైకిలేవటం గమనించి, "తాతయ్యా" అని అరచింది ఉత్సాహంగా. అప్పటికే మరింత ఎత్తుకు లేస్తోంది అనంతం శరీరం. అయినా ఆయన దృష్టి అంతా నిత్యమీద ఉంది. ధైర్యం చెప్తున్నట్టుగా ఒకసారి అమ్మాయి చేతి వేళ్ళు పట్టుకుని, "కొంచం సేపు ఇద్దరం కలిసే ఉందాం రామ్మా" అన్నాడు. ఇద్దరూ జతగా ఆకాశవీధుల్లోకి ఎగిరిపోయారు.

పైకి ఎగిరిన మొదటి క్షణంలో ఒక్కసారి కింద పడిపోతానేమో అనిపించినా తర్వాత సర్దుకుంది నిత్య. తన ప్రయత్నం ఏమీ లేకుండానే మేఘాల నడుమ దారిచేసుకుంటూ దూరిపోవటం ఆమెకు గొప్పగా, ఆశ్చర్యంగా ఉంది,

తన చేతిలో ఉన్న నిత్య చేతివేళ్ళను నొక్కుతూ, "ఎలా ఉంది తల్లీ విహారం?" అని అడిగాడు అనంతం.

"భలే బావుంది తాతయ్యా...కానీ గాలి పీల్చటమే కష్టంగా ఉంది."

"అవును. పైకి వెళ్ళిన కొలదీ అట్లాగే ఉంటుంది. కొంచం సేపయితే అలవాటు అయిపోతుంది. కంగారు పడద్దు. కానీ ఏ పరిస్థితిలోనూ, నీవు పీల్చేగాలి, బయటికి వదిలే గాలికన్నా ఎక్కువగా ఉండాలి."

మౌనంగా కొంతసేపు, కబుర్లు చెప్పుకుంటూ కొంతసేపు ఇద్దరూ చాలా దూరం ప్రయాణం చేశారు.

"ఇంక చాలు నిత్యా! వెనుదిరుగుదాం," అన్నాడు అనంతం కొంతసేపటికి నిజానికి నిత్యకు ఇంకా చాలాదూరం వెళ్ళాలనుంది. కానీ తాతయ్యకు ఎన్నో పనులు. తనతోడే ఉండిపోతే ఎలా? అనుకుని సరేనన్నది. "రేపట్నుంచీ ఎలాగూ తన ఇష్టమే. తన ఇష్టం వచ్చినంతసేపు తిరగొచ్చు. అనుకుని సరిపుచ్చుకుంది.

తాము బయల్దేరిన ఇసుక మైదానం కనిపించగానే, "ఇదుగో ఇట్లా ముక్కుతో కొద్దిగా గాలిపీల్చుతూ, నోటితో హెచ్చుగా గాలి బయటికి వదిలేస్తూ ఉండు నెమ్మదిగా క్రిందికి దిగుదాము" అన్నాడు అనంతం.

నిత్య ఆయన చెప్పినట్లే చేసింది. మెల్లిగా రెక్కల్లో గాలి తగ్గిపోయి, శరీరం ఉష్ణోగ్రత తగ్గటం, మొత్తం శరీరం అంతా కొద్ది కొద్దిగా భారం ఎక్కువపడటం గుర్తించింది. చివరికి గాలిపోయి ముడుచుకుపోయిన రెక్కలతో ఇద్దరూ నేలమీదికి దిగారు. ఆకాశంలో విహరిస్తుండే తెలియలేదుగానీ, అప్పటికి సూర్యోదయమయి నాలుగు గంటలయిందేమో, సూర్యకిరణాలు, వాడి, వేడి హెచ్చుగా ఉంది. తాతా మనుమరాళ్ళిద్దరూ అంగీలు తొడుక్కొని ఇంటిదారి పట్టారు.




"నువ్వు మా అమ్మాయిని చేసుకుంటానంటున్నావ్ బాగానే ఉంది కానీ దాని నెలా పోషిద్దామనుకుంటున్నావ్?" అడిగారు కాబోయే మామగారు.

"ఎలాగేముందండీ నాకొచ్చే రెండువేలతో" [illegible]గా చెప్పాడతను.

"అయితే నేనివ్వాలనుకుంటున్న నెలకు రెండువేలతో కలిపి మీకు"

"క్షమించండి! అది కలుపుతేనే రెండువేలు అయింది" అన్నాడతను వినయంగా.



కాప్షన్‌లెస్ కార్టూన్ల పోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కార్టూన్.

"మళ్ళీ ఎప్పుడు తాతయ్యా?" ఉత్సాహంగా అడిగింది నిత్య.

అది మొదలు ఆమె ఎగిరినప్పుడల్లా, తను వెంట వెళ్ళడం అసంభవం, అని అనంతానికి తెలుసు. తన మనుమరాలు అమాయకురాలే కాదు, వెనుకా ముందూ చూడలేని వయసు ఆమెది; ఉత్సాహం చూస్తే అంతులేకుండా ఉంది. అందుకే తనకు దూరంగా ఆకాశమధ్యంలోకి వెళ్ళనిస్తే ఈ పిల్ల ఏమయిపోతుందో అని ఆయన భయం. అలా అని తన భయాల మూలంగా, సహజబద్ధంగా జరగవలసిన ఏ కార్యాన్నీ ఆపటం తన ధర్మంకాదని కూడా అతనికి తెలుసు.

"మళ్ళీ రేపు ఉదయం" అన్నాడు. నిత్యకు జవాబుగా.

"సాయంత్రం వస్తే ఏం?

"వద్దు. సాయంత్రం బయలుదేరితే, ఎప్పుడు సూర్యుడు అస్తమిస్తాడో సరిగ్గా గుర్తించి జాగ్రత్తపడలేవు నువ్వు. ఇంకా కొన్నాళ్ళు అయితే వెళ్ళొచ్చు."

"సూర్యుడు లేకపోతే ఏం? ఏమవుతుంది?"

అనంతం తనకున్న పరిజ్ఞానంతో నిత్య సందేహం తీర్చే ప్రయత్నం చేశాడు. "విశ్వంలో గల కోట్లకొలదీ ఇతర నక్షత్రాలు, గ్రహాలతో పోలిస్తే, మన "స్వేచ్ఛ" చాలా చిన్నగ్రహం. ఇందులోను సగం సముద్రం నిండి ఉంది. సూర్యుడు వెలుగుతున్నంత సేపూ, తనచుట్టూ తను ప్రదక్షిణం చేసుకునే మన గ్రహం ఒక్కొక్క భాగం ఒక్కొక్క స్థాయిలో సూర్యకిరణాల వేడిని స్వీకరిస్తూ ఉంటుంది. ఒక్కొక్కచోట ఏర్పడే ఉష్ణోగ్రత ఒక్కొక్క స్థాయిలో గాలి పీడనాన్ని కలిగిస్తుంది. ఈ పీడనం తేడాలవల్లే, మన గ్రహం మీది వాతావరణంలో బలమయిన గాలి కదలిక ఏర్పడుతుంది. "దీని సహాయం వల్లనే మనం గాలిలో ఎగురగలుగుతున్నాం. మనకు రాత్రులు మూడు గంటలు సూర్యదర్శనం ఉండదుగద. సూర్యుడు లేనప్పుడు వీచే గాలిలో బలం ఉండదు. ఉష్ణం ఉండదు. అందుకనే మనం రాత్రిళ్ళు ఎగురలేము."

అర్థమయిందా అన్నట్లు చూశాడు అనం-

తం, పొడవాటి పసుపు రంగు గెడ్డంలో వేళ్ళు దూర్చి ఆడిస్తూ.

తాతయ్య ఏది చెప్పినా ఆమెకు అర్థం అవుతుంది. ఎందుకంటే ఆయన రోజూ పాఠాలు చెప్పే బడిలో ఆమె మూడు సంవత్సరాల క్రితమే చేరి, చదువుకుంటున్నది.

* * *

నిత్య మొదటిసారి తాతయ్య చేతివేళ్ళు పట్టుకుని గాలిలోకి ఎగిరిన రోజునుండీ, పన్నెండు గంటలకొక రోజు, అయిదువందల రోజులకొక సంవత్సరం చొప్పున పది సంవత్సరాలు గడిచాయి.

ఇప్పుడామె ఒక్కసారి గాలిలోకి వెళ్ళిపోయిందంటే ఆమె వేగంతో పోటీపడగల అమ్మాయిలెవరూ ఆమె వయసులో లేరనే చెప్పవచ్చును కొన్ని గంటల్లో ఆమె కొన్ని మిలియన్ల కిలోమీటర్లు దూరం ప్రయాణం చేసి తిరిగి వస్తూ ఉంటుంది. అయినా ఆమెలో తీరని కోరిక ఒకటుంది. ఎక్కడో సుదూరంలో ఉన్న మరేదయినా గ్రహం మీద దిగితే ఎలా వుంటుంది? అక్కడి మనుషులు తమలాగా ఉంటారా? అన్నది తెలుసుకోవాలన్న కుతూహలం చాలా ఉంది ఆమెకు. కానీ 'స్వేచ్ఛ' గ్రహం మీద నివసించే మనుషుల కట్టుబాటు ప్రకారం, ఎవరయినా ఎంత దూరమయినా, ఆకాశంలో ప్రయాణించ వచ్చుగానీ, అక్కడినించే కనిపించే ఏ దృశ్యమయినా, భూభాగం అయినా, గ్రహం అయినా చూడాల్సిందే తప్ప క్రిందికి దిగరాదు. వెనుదిరిగి వచ్చి దీనిమీదే దిగాలి అని నిర్బంధం. ఈ నిర్బంధంలో అర్థంలేదని నిత్య వాదం అమె కొన్ని రోజులుగా, ఆ నిర్బంధాన్ని అతిక్రమించగల ఆత్మవిశ్వాసాన్ని, తన మనసులో పేర్చుకుంటూ వస్తున్నది. కానీ విషయం అక్కడే నిక్షిప్తంగా ఉండిపోయిందే తప్ప, అనంతం తాతయ్యకు గానీ, ఆమెను ప్రాణంగా ప్రేమించే స్నేహితుడు పావన్‌కి గానీ తెలియలేదు.

* * *

నిత్య కోరిక తీరగల రోజు వచ్చింది.


పావన్‌తో స్నేహం గట్టిపడింది మొదలు నిత్య ఎన్నడూ ఒంటరిగా గగన విహారానికి వెళ్ళలేదు. ఎప్పుడూ వెంట స్నేహితుడు కూడా ఉండవలసిందే!

అలాంటిదీరోజు పావన్ ఏదో ముఖ్యమయిన పనివల్ల రాలేకపోవటం, నిత్యకు గొప్ప అవకాశం అయింది. ఆవేళ సెలవు రోజు కూడా! మరొకప్పుడయితే, పావన్ వెంట ఏ సుదూర సుందర ప్రాంతానికో వెళ్ళి రోజంతా ఆనందంగా గడిపి ఉండేది. ఇవాళ అతను లేడు. అయినా ఉదయమే బయలుదేరింది.

"నీ స్నేహితుడు లేడు కదమ్మా" అని వారించబోయిన తాతయ్యకు "ఒక గంటలో తిరిగి వచ్చేస్తాలే తాతయ్యా" అని చెప్పి ఒప్పించి ఆకాశంలోకి ఎగిరిపోయింది.

రోజూ సూర్యదర్శనం అయే దిక్కుగా

---



'రాజశ్రీ! ఒక వేళ నాకున్న ఆస్తి అంతా పోగొట్టుకున్నా నువ్వు నన్నిలాగే ప్రేమిస్తుంటావా?" అడిగాడు లక్షాధికారి లక్ష్మయ్య.
రాజశ్రీ ఆరాధనగా అతని కళ్ళలోకి చూస్తూ "అవునండీ నా ప్రేమ ఎప్పుడూ ఇలాగే ఉంటుంది! కాపోతే మీకు దూరమయాననే బాధమాత్రం అప్పుడప్పుడు కలుగుతుందనుకుంటాను?" అంది.

ప్రయాణిస్తూ ముందుకు వెళ్ళింది. ద్విగుణీకృతమయిన ఉత్సాహంతో ఆమె అలా ఎంత దూరం వెళ్ళిందో, ఎన్ని గంటలసేపు ప్రయాణించిందో ఆమెకు గుర్తు తెలియ లేదు, ముందుకు వెళుతున్న కొలదీ సూర్యుని పసుపురంగు తేలిక అవుతూ వచ్చి పూర్తి తెల్లని కాంతిగా మారిపోవడం నిత్య గుర్తించింది సమయము గడుస్తున్న కొలదీ, సూర్యకిరణాల వేడి తగ్గిపోవటం గమనించి రాత్రి కాబోతున్నదేమో అనుకుంది. వెళుతున్న ఎత్తునుండీ కొద్దిగా కిందికి దిగి పరీక్షగా నేలమీదికి చూపులు సారించి చూసింది. అక్కడేదో నగరమో, ఊరో ఉన్న ఆనవాళ్ళు కనిపించాయి. ఆమెకు కావలసింది అదికాదు. తనకు కనిపిస్తున్నది 'స్వేచ్ఛ' లోనే మరొక భాగంకాదు అని కచ్చితంగా తెలిస్తే సంతోషిస్తుంది. అందుకోసం మరింత కిందికి దిగాల్సి వచ్చింది.

ఆమె కిందికి చూడబోయే లోపల ఆమె చూపులను మరొక వింత వస్తువు ఆకర్షించింది. తను వెళుతున్న ఎత్తులోనే, తన వేగంలో పదో వంతు వేగంతో గాలిలో తేలుతున్న ఆ వస్తువు, తను చిన్నప్పుడు ఆడుకున్న రబ్బరు బెలూను ఆకారంలో, అంతకు వంద రెట్ల పరిమాణంలో ఉన్నది. తన వేగం తగ్గించుకుని దాన్ని వెంబడించింది. కిందికి దిగేదాకా ఆ బెలూను ఆకారం లోపల ఒక మనిషి ఉన్నాడని, అతను తన్నే గమనిస్తున్నాడని నిత్యకు తెలియలేదు.

ం ం ం


అది అయిదు అంతస్తులతో ఒక ఎకరం ప్రదేశంలో విస్తరించి ఉన్న రాజ భవనం. మూడవ అంతస్తులోని పదహారవ గదిలో ఉన్న పెద్ద కిటికీ దగ్గర నిలుచుని, కిటికీ ముప్పాతిక పట్టుకుని బయటికి చూస్తూ ఉంది. తను ... మాడు ... ఆమెను ... అతనన్నట్లుగా ... లేదు

ఇలా నిర్బంధంలో ఎందుకు ఉన్నదీ ఆమెకు అర్థం కాకుండా ఉంది. వచ్చినప్పటి నుంచీ వరుసగా జరిగిన సంఘటనలను గుర్తు చేసుకుంది నిత్య.

నేల మీద దిగగానే కుప్పగా అయిపోయిన బెలూన్ లోపల్నుంచీ తప్పించుకుని బయటికి వచ్చిన తనకు రెండంతలు ఎత్తు, అందుకు తగిన ఆకారంలో ఉన్న మనిషిని చూసి భయపడింది. కానీ అతని స్నేహపూర్వకమయిన నవ్వు, పలుకరించిన తీరు, భాష ధైర్యాన్నిచ్చాయి. కొద్దిగా ఉచ్చారణలో తేడా తప్పితే అతనిదీ తమ భాషే.

ఆశ్చర్యంగా తన రూపాన్నీ, రెక్కలనూ గమనిస్తూనే అతడు తన వివరాలు అన్నీ అడిగి తెలుసుకున్నాడు. అతని పేరు వాయుదూత అట. రోజుకు అయిదారుసార్లు బెలూన్‌లో ఆకాశంలోకి వెళ్ళి వాతావరణంలో మార్పులను గమనించి రికార్డు చేయటమే తన ఉద్యోగం అట. ఆ గ్రహం పేరు 'లోహ' అనీ, తను దిగిన ప్రదేశం, 'లోహ'ను విస్తరించి ఉన్న దేశానికి రాజధాని అనీ తెలిసి చాలా సంతోషించింది నిత్య. అక్కడ రోజుకు ఇరవై గంటల కాలం ఉంటుందని కూడా ఆమెకు వాయుదూత ద్వారానే తెలిసింది. కిందికి దిగి రెక్కలు ముడుచుకోగానే వేసుకునేందుకు తన దగ్గర దుస్తులు లేవు. అవీ వాయుదూతే ఇచ్చాడు. అతను రెండు అంగీలు ఇవ్వడం చూసి ఒకటి చాలన్నది నిత్య. "రెండూ అవసరం అవుతాయి వేసుకో" అని అతనంటే ఆశ్చర్యపోయినా, అతను చెప్పినట్లే చేసింది. అందులో ఒకటి మెడ నుంచీ నడుం దాకా సరిపోయింది. రెండోది నడుం నుండీ పాదాల వరకూ కప్పింది.

అతను నిత్యను తన ఇంటికి తీసుకుని వెళ్ళాడు. ఆ వెళ్ళడం చాలా రహస్యంగా నిశ్శబ్దంగా జరిగింది. అంత రహస్యం




కాప్షన్ [illegible] కార్టూన్ పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కాప్షన్

ఎందుకో తనకు మరో గంటకు తెలిసి వచ్చింది. 'వాయుదూత' బల్ల మీద అయిదారు పళ్ళాలలో ఏవేవో పదార్థాలు ఉంచి తనూ కూర్చుంటూ నిత్యను భోజనం చేయమన్నాడు. భోజనానికి అంత ఆహారం ఎందుకో ఆమెకు అర్థం కాలేదు అందులో నాలుగోవంతు తాము రోజు కొక్కసారి తినటం; అతను అంతేసి ఆహారాన్ని రోజుకు మూడుసార్లు తింటామని చెప్తే అదిరిపోయింది. అన్నం అనీ, ఉడికించిన పప్పు కూరగాయలు, గుడ్లు, వేయించిన చేప ముక్కలు ఇలా ఒక్కొక్క పదార్థం పేరు అతన్ని అడిగి తెలుసుకుంది. ఆసక్తిగా అన్నీ రుచి చూసింది. చాలా బాగున్నాయనిపించింది.

తర్వాత అతను తనకున్న రకరకాల దుస్తులు అన్నీ చూపించాడు. వాటిల్లో అన్ని రకాలు, అన్ని రంగులు ఉండగలవని ఆమెకి ఇప్పుడే తెలిసింది. అతనికి తన గురించి, చెప్తూ, అతని గురించి తను తెలుసుకుంది. వీళ్ళు తమలా స్వయంగా గాలిలో ఎగరలేకపోవటం తప్పిస్తే, అన్ని విధాలా ఇక్కడి జీవనం తమకన్నా మెరుగు అనిపించింది.

అతని మాటల్లో నాలుగయిదు సార్లు 'నియంత' అన్న పదం వినటం గమనించింది. కుతూహలంగా అడిగింది, "నియంత అంటే ఎవరు?" అని. "ఈ గ్రహం మొత్తానికి సర్వాధికారి 'నియంత' మాకు తిండి, దుస్తులు, ఇల్లు అన్నీ ఆయనే ఇస్తాడు" అని అతనింకా వివరాలు చెప్పే లోపల బయట తలుపులు తట్టిన చప్పుడయింది.

చప్పుడు విని అతనెందుకో కంగారు పడటం గమనించింది నిత్య. తలుపు తీసాడు. వచ్చింది దాదాపు అతని అంతే ఎత్తూ, లావూ ఉండి, బిగుతుగా ఒంటికి అతుక్కున్నట్లు దుస్తులు వేసుకుని, చేతిలో పొగడాటి లోహపు కడ్డీలేవో పట్టుకుని ఉన్నారు.

"వాళ్ళెవరు?" అన్న తన ప్రశ్నకు అతను "సైనికులు.... నియంత సైనికులు" అని జవాబిచ్చే లోపల, వాళ్ళు 'వాయుదూత'ను తనను గురించి ప్రశ్నించటం గుర్తించింది నిత్య.

వాళ్ళు చాలా వేగంగా మాట్లాడుతుండటం వల్ల, వాళ్ళ సంభాషణ ఏమీ నిత్యకు అర్థం కాలేదు. మాటలు అయిన తర్వాత, "పద పోదాం మనం నియంత దగ్గరికి వెళ్ళాలి" అన్నాడు వాయుదూత.

"ఆయనకు.... ఎలా తెలిసింది?"

"తెలియకపోవటమా? నిన్ను [illegible]

తీసుకొచ్చింది.... లాభం లేదు. .. ఆయన గొప్పవాడు. అన్నీ తెలిసిపోతాయి....నువ్వు ఈ గ్రహం మీద దిగి తప్పు చేశావేమో" అని గొణుగుతున్నట్లుగా అంటూ నిత్య చేయి పుచ్చుకుని లాక్కుని సైనికుల వెంట బయలుదేరాడు వాయుదూత.

అప్పటి నుంచీ తను ఈ రాజభవనం లోని ఈ గదిలో చేర్చబడింది. అది మొదలు రకరకాల ఆహార పదార్థాలు తినటం, దుస్తులు వేసుకోవటం, నిద్రపోవటం తప్ప తను ఏమీ చేయటం లేదు. రెండవ రోజు నిత్యను 'నియంత' మందిరంలోకి తీసుకు వెళ్లారు.

నియంతను చూడగానే నిత్యకు, తెల్లని రాతిలో చెక్కిన ఏడడుగుల విగ్రహం కదిలి వస్తున్నట్లు అనిపించింది. అతని దుస్తులు, తలమీది ఆభరణం కూడా కళ్ళు చెదిరేలా మెరిసిపోతున్నాయి. అతని రూపం, ఆకారం చూసి చాలా గొప్పగా, అందంగా ఉన్నాడని అనుకుంది. కానీ అతని చూపుల్లో తీవ్రత మాత్రం భరించలేనిదిగా ఉంది. అతనొక సేవకురాలిని పిలిచి, నిత్య వేసుకున్న దుస్తులు తీయించాడు ఆమె రెక్కలను, శరీరం మీద ఉన్న ఈకలను ఆశ్చర్యంగా గమనించాడు. తనకు ఎగరటానికి వెళ్లేటప్పుడంతా అలా దుస్తులు తీసేయటం అలవాటే అయినా, అలా నియంత ఆజ్ఞ మేరకు దుస్తులు తీయటం, తన శరీరాన్ని ప్రదర్శించటం ఎందుకో ఎబ్బెట్టుగా అనిపించింది. అతని చూపులు తన శరీరంలో వేడిని పుట్టిస్తున్నట్లు అనుభూతి కలిగింది.

[illegible] దుస్తులు వేసుకుని, ఈ గది లోకి వచ్చేసిన తర్వాత కంగారు తగ్గి, ఒళ్ళు చల్లబడినట్లు తేలికగా తోచింది. అప్పటి నుంచీ ఈ భవనం లోంచి ఎప్పుడు బయట పడతానా అని ఎదురుచూస్తోంది. మళ్ళీ ఆకాశంలో ఎగిరి పోవాలని, తాతయ్య దగ్గరికి చేరుకోవాలనీ, పావన్‌తో షికారు చెయ్యాలనీ నిత్య మనసు పీకుతోంది.

నిత్య అలా కిటికీ లోంచి చూస్తూ ఉండగానే సాయంత్రం గడిచి రాత్రి అయింది. తలుపు తీసిన చప్పుడయితే వెనుదిరిగి చూసింది. వాయుదూత వచ్చాడు. సంతోషంతో అతని రెండు చేతులూ పట్టుకుని, "ఎక్కడికి పోయావు?" అని అడిగింది.

అతను జవాబేం చెప్పకుండా "ఎట్లుందిక్కడ?" అని అడిగాడు.

"బావుంది. కానీ నేను మా తాతయ్య దగ్గరికి పోవాలి. నన్నెప్పుడు వెళ్ళనిస్తారు?"

"నిన్ను 'నియంత' పెళ్ళి చేసుకోబోతున్నాడు" తల ఒంచుకుని చెప్పాడు వాయుదూత. ఒంటరివాడుగానే నలభయి ఏళ్ళ జీవితాన్ని గడిపిన అతనికి, నిత్యలో తల్లి, చెల్లి, ప్రియమైన స్నేహితురాలు, కూతురు అందరూ కలగలిసిపోయి ఒక రూపంగా దర్శనం అవుతున్నది. జాలితో, అభిమానంతో అతని హృదయం కరిగిపోతున్నది.

" 'పెళ్ళి' అంటే..."

"పెళ్ళంటే నీకు తెలీదా? ఒక స్త్రీ పురుషుడితో కలిసి ఉండేందుకు జరిగే ఒప్పందాన్ని మేం పెళ్ళి అంటాము."



"నువ్విలా అందంగా చూస్తూంటే ఏమనిపిస్తుందో తెలుసా?"
"ఏమనిపిస్తుంది?" సిగ్గుపడుతూ అడిగింది హేమలత
"నిన్ను ముద్దుపెట్టుకోవాలనిపిస్తుంది!" చెప్పాడతను.
"అయితే త్వరగా కానీ! ఇలా ఎక్కువ సేపు చూడటం కష్టం" అంది హేమలత.

"మరి ఆయనకు నాతో ఏం పని?? ఇక్కడే తన కిష్టమయిన వారుంటారుకదా"

"ఎందుకు లేరు? ఇప్పటికి తనకు నచ్చిన అయిదుగుర్ని పెళ్ళి చేసుకున్నాడు. నువ్వు ఆరోదానివి".

"ఛ! అదేమిటి? మాలో ఒక పురుషుడితో ఒక స్త్రీ మాత్రమే స్నేహం చేస్తుంది. కలిసి వుంటుంది. అయినా నేనిక్కడ ఎలా వుండిపోతాను? మా గ్రహానికి వెళ్ళిపోవాలి కదా!"

"నువ్వు వెళ్ళటం లేదు. నిన్ను వెళ్ళనివ్వరు. నియంతకు నచ్చిన స్త్రీని ఈ భవనం దాటి వెళ్ళనివ్వరు. అసలు నేను నిన్ను చూడరావటం ఎంత కష్టం అయిందో నీకు తెలీదు."

పరిస్థితి అర్థంఅయింది నిత్యకు నియంత రూపాన్ని గుర్తు తెచ్చుకుంది. అతనితో అప్పటికే అయిదుగురు స్త్రీలను చేపట్టిన మనిషితో తను ఆరోదానిగా కలిసివుండటం తలుచుకుంటే ఒళ్ళు జలదరించింది.

"ఒద్దు మిత్రమా! నేనిక్కడ ఉండటమే జరిగితే ఎక్కువ రోజులు బ్రతకలేను. స్వేచ్ఛలేని ఈ జీవితం, నాకు ఊపిరి ఆడనివ్వదు. ఆకాశంలో విహరించలేని రోజు నేను బ్రతికేఉంటే వ్యర్థమే నన్నే రకంగా అయినా ఈ నిర్బంధం నుంచీ తప్పించు," అని వాయుదూతను బ్రతిమాలుకుంటున్న నిత్యకు ఏడుపు కట్టలు తెంచుకుని వచ్చేసింది.

"ఒద్దు ఏడవకు. ఏడ్చి అలసిపోవద్దు. ధైర్యం తెచ్చుకో. నువ్వు చేయవలసింది చాలా ఉంది. నువ్వీరాత్రి ఈ భవనం నుంచీ తప్పుకునే ఏర్పాటు చేశాను. జాగ్రత్తగా బయటపడి, హాయిగా ఎగిరిపో" అన్నాడు వాయుదూత మెల్లగా, నిత్య కన్నీళ్ళు తుడుస్తూ.


"రాత్రి బయటపడి ఏం లాభం? సూర్యుడు పుట్టిన తర్వాతగాని నేను ఎగురలేను. పోనీ అంతవరకూ నన్ను నీ ఇంట్లో ఉంచుకో" అన్నది కొద్దిగా ధైర్యం కూడు కుంటున్నది ఆమెలో.

"నా ఇంట్లో నీకు రక్షణలేదు. బయట పడిన వెంటనే నువ్వీగ్రహాన్నుంచీ దూరంగా వెళ్ళిపోవలసిందే. నువ్వు రాత్రి ఎగరలేవని నాకు తెలుసు. అందుకే ఒక ఏర్పాటు చేశాను. నీ కోసం ఈ భవంతి పై కప్పు మీద ఒక బెలూన్ తయారుగా ఉంచాను. దాంట్లోకి వాయువు ఎలా నింపాలో, ఇంధన వాయువు సిలెండర్ల సహాయంతో ఎలా వేడెక్కించాలో, వేడెక్కిన బెలూన్ ఆకాశం లోకి ఎగిరిన తర్వాత దాన్ని ఎలా నడపాలో, ఏ వయస్సు వెళ్ళాలో నీకు వివరంగా అన్నీ చెప్తాను. దాని వేగం నీ వేగంతో ఎక్కడా సరితూగదు అయినా తప్పదు. నువ్వు ఎగరలేనంత సేపు దానిలో వెళ్ళు. రాత్రి గడిచి సూర్యదర్శనం అయినతర్వాత నీకు దాని అవసరం ఉండదు. హాయిగా నీ రెక్కలతో ఎగిరిపో "మనకు సమయం ఎక్కువగా లేదు. నేను త్వరగా ఎవరూ గమనించక ముందే ఇక్కడి నుంచీ బయట పడాలి. జాగ్రత్తగా విను" అన్ని వివరాలు చెప్పటం ప్రారంభించాడు వాయుదూత.

అంతా విన్న తర్వాత "నువ్వు నాతో రావూ?" అని అడిగింది నిత్య, "నాకు నీ మాదిరి రెక్కలు లేవు కదా? నేనేం చేయగలను నా అవసరం నీకు లేదులే నువ్వు విహంగానివి. నేను మామూలు మనిషిని" అని మొదటిసారిగా చిరునవ్వు నవ్వాడు వాయుదూత.

ం ం ం ం

నిత్య సూక్ష్మగ్రాహి కనుక వాయు దూత చెప్పిన దంతా సులభంగా అర్థం చేసుకుంది. అర్థరాత్రి దాటిన తర్వాతగది లోంచి బయటికి చేరుకుంది వాయు దూత సూచించిన మార్గం



కా[illegible] కార్టూన్ల పోటీలో [illegible] బహుమతి పొందిన కార్టూన్

లో భవనం పై కప్పు చేరుకుంది.

బెలూన్‌లో హీలియం నింపుకుని, లోపల చేరి, గాస్ బర్నర్ వెలిగించింది. మిగతా ఉపకరణాలు, వెళ్ళ వలసిన దిక్కును, వేగాన్ని నియంత్రించే మానిటర్లను సరి చూసుకుంది. ఉష్ణోగ్రత మాపకాన్ని గురించి తీసుకోవలసిన జాగ్రత్త గుర్తుచేసుకుంది. మాపకంలో ముల్లు, ఎరుపు రంగు మార్క్ దాటి వెళ్ళేంత ఉష్ణోగ్రత పెరగ నివ్వకుండా చూసుకోవాలి. ఎందుకంటే వేగం కోసం, వేడి ఎక్కువ చేస్తూపోతే, బెలూన్ తయారు చేసిన ప్లాస్టిక్ పొరలు కరిగిపోయి, బెలూన్ మొత్తం కూలి పోగలదు. నిత్యకి జాగ్రత్తలు ఏర్పాట్లు అన్నీ చిరాకుగా వున్నాయి. ఆకాశంలో హాయిగా ఎగర గలిగి, రెక్కలు ముడుచుకుని ఇలా బెలూన్‌లో కూర్చోవటం ఆమెకేమీ నచ్చటం లేదు. అయిదునిముషాల్లో బెలూన్ భవంతి కప్పు నుంచీ ఎగిరి గాలిలో పైకి లేచింది.

అలా ఎన్ని గంటలు బెలూన్ లో ప్రయాణించిందో కానీ, బెలూన్ ప్లాస్టిక్ పొర లోంచి బయట చీకట్లు తొలిగి వెలుగు కిరణాలు కనిపించటం గుర్తించి ఆనందం పట్టలేక పోయింది. రెక్కలు విప్పుకుని బెలూన్ లోపలే వున్న చోటులోనే సర్దుకుని తయారుగా కూర్చుంది. బయటి గాలి నింపిన సిలిండరు ట్యూబు కలిసిన మాస్క్ ముఖానికి వేసుకుంది.

మొదటి సూర్యకిరణాలు కనిపించిన గంట తర్వాత నిత్య బెలూన్ నుంచీ బయట పడి, రెక్కలతో ఎగురుతూ ఆకాశ వీధిలోకి దూసుకు వెళ్ళింది. అలా తన రెక్కలతో తాను ఎగురుతూ వుంటే పోయిన ప్రాణం లేచి వచ్చినట్లుగా వుంది ఆమెకు.

కానీ బెలూన్ వదిలేసిన తర్వాత తను తమ గ్రహం వయిపు సరి అయిన మార్గం లో వెళ్ళుతున్నదీ లేనిదీ తెలుసు కోవటం కష్టం అయింది. అయినా వచ్చేటప్పుడు ఎలా వచ్చిందో తన మెదడులో రికార్డ్ అయి వుంటుందని తెలుసు. ఆ ధైర్యం తోనే ముందుకు వెళ్ళ సాగింది.

మధ్యాహ్నం అయే సరికి నిత్య వేగం బాగా పెరిగింది. కానీ తమ గ్రహం దరి దాపులకు కూడా వచ్చినట్లు అనిపించలేదు. తగినంత విశ్రాంతి లేకనేమో, నిత్యకు అలసటగా వుంది. అయినా పట్టుదలగా ఎగురుతూ వుంది.

క్రమంగా సాయంత్రం అయి సూర్యుని వెలుగు, వేడి తగ్గటం ప్రారంభమయింది. నిత్య గుండె జారి పోతున్నది. కొద్దిగా కిందికి

దిగి తను ఏ ప్రాంతంలో వున్నదీ గమనించి చూసింది. వీలయితే ఆ ప్రాంతంలో దిగి రాత్రి గడిపితే నయం అనిపించింది. మసక వెలుగులో క్రింద ఆకుపచ్చని నీళ్ళతో సముద్రం కనిపించింది. సముద్రంలో కెరటాల శబ్దం పలుచగా వినిపిస్తోంది. సముద్రంతమ గ్రహానికి సంబంధించిందే నని తెలుసు. దాంతో సంతోషంగా వున్నా, సముద్రం దాటడం ఎలా సాధ్యమవుతుందో నిత్య అర్థం కాలేదు. తనిప్పుడు ఏ మాత్రం రెక్కల్లో గాలి తగ్గించుకున్న క్రింద సముద్రంలో పడి చచ్చిపోవటం ఖాయం. సముద్రంలోని వేడిసీళ్ళ వెచ్చదనం తనకింత దూరానికే తెలుస్తోంది. ఏమయితే అయిందని రెక్కల్లో గాలి పూరించుకుంటూ మరింత ఎత్తుకు ఎగిరి ముందుకు సాగింది. చల్లని సాయం కాలపు గాలికి ఎదురు నిలిచి, రెక్కలను ఆడిస్తూ దారి చేసుకుని వెళ్ళింది.

ం ం ం ం

నక్షత్రాల వెలుగులో తళతళ లాడుతున్న ఇసుక మైదానంలో ఒకచోట ఒంటరిగా కూర్చుని రోదిస్తున్నాడు అనంతం. ఎవరిదో భుజం మీద చేయి పడితే చూశాడు. నిత్య స్నేహితుడు సైమన్. "రా తాతయ్యా! రాత్రి అయి పోయింది గదా!" అని పిలుస్తున్నాడు.

నిత్య కనిపించకుండా వెళ్ళిన రోజు నుంచీ యువకుడు ఈ వృద్ధుని అంటి పెట్టుకుని వుంటున్నాడు. అతనికి తోడుగా కొంతసేపు ఉంటూ, మరి కొంతసేపు ధైర్యం చెపుతూ ఉన్నాడు.

నిరాశగా ఆకాశంలోకి చూడబోయిన అనంతం కళ్ళకి నక్షత్రాలు కనిపించలేదు. చీకట్లో తెల్లని రెక్కలు చాచి ఎగురుతూ వస్తున్న నిత్యను చూసి స్థాణువయి నిలుచుండి పోయాడు తాతయ్య.

"సైమన్ అటు చూడు" అన్న మాటలు అతి కష్టం మీద బొంగురు స్వరాన్ని దాటి బయటికి వచ్చాయి.

అప్పటికే సైమన్ కళ్ళు కూడా ఆకాశం వయిపు తిరిగి వున్నాయి. నిత్య మెల్లగా క్రిందికి దిగుతోంది. రెండు చేతులు చాచి ఆమె క్రింద పడితే పట్టుకుందామని వెళుతున్న ఆ ఇద్దరికీ ఆమె ఆ చీకట్లో రెక్కలు విరి చేసే చలిగాలులతో పోటీ పడి ఎలా ఎగిరి వచ్చిందీ అర్థం కాలేదు.


60 రోజుల ఉచిత వాడకం

పండుగ ప్రత్యేకం— టేప్ రికార్డర్ ఉచితం

జెట్ నేషనల్ ఆల్‌వరల్డు టు-ఇన్-వన్ మోడల్-84 ట్రాన్సిస్టర్‌తో కలిపి పోస్టేజి, ప్యాకింగ్, సేల్స్‌టాక్సు మరియు ఒక కాసెట్ ఉచితంగా కలిపి సెట్ రు. 175/- కే లభిస్తుంది. మీకు తృప్తి నివ్వని ఎడల త్రిప్పి పంపేయవచ్చు ఇంగ్లీషులో మాత్రమే క్రింది అడ్రసుకు పంపండి. అడ్వాన్సు అక్కరలేదు.



DEEPAK ENTERPRISES (Z)
86, Govindnagar, AMBALA CANTT.